# యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా పి.బెన్ షాలోమ్



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్:** యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా పి.బెన్ షాలోమ్ శుక్రవారం విధులను చేపట్టారు. హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తున్న పి.బెన్ షాలోమ్ ను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 16 మార్చి, 2024 | పేజీలు : 6


# కేంద్రం సిఏఏను వెనక్కి తీసుకోవాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట:** వివాదస్పద సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఏఏను వ్యతిరేకించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకవచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని తెలంగాణలో అమలుచేయకుండా చూడాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ప్రజలు సామరస్యంగా జీవిస్తున్న ఈ దేశంలో ఇలాంటి చట్టాలు తీసుకరావడం సరికాదని ఆయన అన్నారు. కేంద్రలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ, లౌకిక విలువలకు తూట్లు పొడిచే వినాశకర చర్యకు పూనుకుందన్నారు. మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్న మోడీ సర్కార్ మరో ముందడుగు వేసి లోక్‌సభ ఎన్నికలకు ముందు పౌరసత్వ సవరణ చట్టం 2019ను అమలు చేస్తున్నట్లు ప్రకటించడం అహేతుకమైన చర్య అని ఆయన అభివర్ణించారు. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైనప్పటికి విపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో ఆందోళణ వ్యక్తం చేసి ఉద్యమించినప్పటికి నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తున్న మోడీ సర్కార్ వివాదస్ప ద చట్టాన్ని ఆమోదించిన నాలుగు సంవత్సరాల తరువాత ఈ కుట్రను అమలుల్లోకి తీసుకవచ్చిందని ధ్వజమెత్తారు. సిఏఏ చట్టం వివక్షతో కూడినదని అన్నారు. మత విభజన చట్టాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోమని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్,రేగటి లింగయ్య, అనంతుల జానయ్య, ఐతరాజు లింగయ్య, రేగటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

## డిఎస్‌పి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/కోదాడ:** సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ డియస్పీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రధానంగా బ్యాంకింగ్‌రంగానికి సంబంధించి అనేక మోసాలు జరుగుతున్నాయని అపరిచితమైన వ్యక్తులతో లావాదేవీలు నిర్వహించవద్దన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మోసాలు చేసే అవకాశం ఉందని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు అకౌంట్ నంబర్లు, ఆధార్‌నంబర్లు ,ఓటిపిలు ఎట్టి పరిస్థితుల్లో అపరిచితమైన వ్యక్తులకు , సంస్థలకు ఇవ్వవద్దని సూచించారు. అత్యాశకు వెళ్లి డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు. మోసాలకు గురైనా వారు 1930కు ఫిర్యాదు చేయాలని కోరారు. అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ గాంధీ, సైబర్ సెక్యూరిటి ఇన్స్‌పెక్టర్ లక్ష్మినారాయణ, పోలీస్ టెక్నికల్ సిబ్బంది మహేష్,సైదులు,కళాశాల హెచ్‌వోడిలు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం




**ప్రజాపక్షం/ఆలేరు :** దేశంలోని ప్రధాన సమస్యలను ప్రజలు ప్రశ్నించకుండా వారి మధ్య చిచ్చులు పెట్టి మతం పేరుతో రెచ్చగొడుతున్నారని భగత్ సింగ్ ఇచ్చిన ప్రేరణతో బిజెపి మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా యువతరం విద్యార్థి లోకం ఉద్యమించాలని పివైఎల్ ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో భగత్ సింగ్ 93వ వర్ధంతి పోస్టర్‌ను ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుమార్, ఉదయ్, లక్ష్మ ణ్, ప్రసాద్, రాఘవేంద్ర, యశ్వంతు, శ్రావణ్, నరేష్, భువనేశ్వర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంఘ నాయకులను విడుదల చేయాలి

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజీగిరికి ప్రధానమోడీకి వస్తున్న నేపధ్యంలో రాష్ట్రంలో ఉన్న యువతజన సంఘాలన, ప్రజాస్వామికవాదులను పోలీసులు అక్రమ అరెస్టు చేసి నిర్బంధించడం సిగ్గుమాలిన చర్య అని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమల్లోకి తీసుకవచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని వెనక్కి తీసకోవాలని, ప్రజలు సామరస్యంగా జీవిస్తున్న దేశంలో ఇలాంటి చట్టాలు తీసుకరావడం సరికాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ,లౌకిక విలువలకు తూట్లు పొడిచే వినాశకర చర్యలకు పూనుకుందన్నారు.మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్న మోదీ సర్కార్ లోక్‌సభ ఎన్నికలకు ముందు పౌరసత్వ సవరణ చట్టం 2019ను అమలు చేస్తున్నట్లు ప్రకటించడం అహేతుకమైన చర్య అన్నారు.మత విభజన చట్టాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోమని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేసిన యువజన సంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎండిపోయిన వరి పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** వర్షాభావ పరిస్థితుల మూలంగా ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఈ రబీ సీజన్‌లో సాగు చేసిన పొలాలు నీరులేక ఎండిపోతున్నాయని అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల మూలంగా భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోవడంతో నీళ్లు రాక సాగు చేసిన వరిపంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టుల కింద రైతులు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టిన బోర్లు,బావులు తీసుకున్న నీళ్లు రాక వేసిన వరిపంటలు ఎండిపోయాయి అన్నారు. దీంతో తెచ్చిన అప్పులు పూడక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందన్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారలు ఎండిపోయిన పంటలపై విచారణ జరిపి ఎకరానికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా, రైతు సంఘం జిల్లా నాయకులు మందడి రామ్‌రెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, ఏనుగుల వీరాంజనేయుల, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పట్నం జిల్లా కార్యదర్శి జిల్లపల్లి నరసింహారావు, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్,వ్యకాస జిల్లా కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, సిఐటియూ జిల్లా నాయకులు రణపంగ కృష్ణ,నాగటి చిన్నరాములు, ప్రజాసంఘాల నాయకులు కోడి ఎల్లయ్య, కిన్నెర వెంకన్న పాల్గొన్నారు.

# అక్రమ కబ్జాలపై చర్యలు ఏవీ..?

## ఫిర్యాదు అందినా స్పందించని వైనం

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** రాష్ట్ర రాజధానికి అతి సమీపంలో ఉన్న జిల్లా కేంద్రం అయిన భువనగిరి పట్టణంలో అక్రమ కబ్జాల తంతు కొనసాగుతోంది. ఫిర్యాదులు అందినా అక్రమ కబ్జాల విషయంపై మున్సిపల్, రెవెన్యూ, పోలీసులు స్పందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.తాజాగా పట్టణంలో ని 27 వ వార్డులో సర్వే నంబర్ 963 పరిధిలో భారత్ టాకీస్ ముందు ఉన్న భూమిఉన్న భూమి కబ్జా కు గురైందని తెలుస్తోంది.కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నారని అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.సర్వే నెంబర్ 963 వక్ఫ్ బోర్డు కు సంభందించినదని కబ్జా చేస్తే కేసులు నమోదు అవుతాయని బోర్డు నాటి ఉన్నా కబ్జా జరుగుతున్నట్లు తెలుస్తోంది.రాత్రికి రాత్రే బేస్మెంట్ కట్టడానికి ముగ్గు పోసినట్లు కనిపిస్తుంది.కబ్జా చేయడమే అక్రమార్కుల లక్ష్యం గా కనిపిస్తున్నా అధికారులు ఇటువైపు చూడకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి



వక్ఫ్ బోర్డు భూమి అని బోర్డుకు సంబంధించిన సిఈవో తెలిపడంతో హైకోర్టుకు సంబంధించిన ఆదేశాల కాపీ వారి వద్ద ఉందని చెప్పడంతో తాత్కాలికంగా చర్యలను నిలుపుదల చేసాం. ప్రభుత్వ అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేయాలని అక్రమంగా కబ్జా చేసి నిర్మాణం చేస్తే మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

## ఎలక్ట్రీషియన్ బొల్ల బాలరాజు

సుమారు120 గజాల భూమి లో ఏండ్ల క్రితం నుండి ఉప్పలమ్మను కొలస్తున్నాం. 27వ వార్డు భారత్ టాకీసు ముందు ఈ గుడి ఉంది. అధికారులకు అందరికీ తెలిసినా గుడి పక్కనే కొందరు భూమి కబ్జా చేసి నిర్మాణం చేస్తున్నారని తెలిసి అధిజారులకు తెలియజేసాం. వారు వచ్చి పరిశీలించి నిర్మాణాలను ఆపేసారు. గుడికి సంబంధించిన భూమి కబ్జా చేస్తే ఊరుకునేది లేదు. ఈ ఉప్పలమ్మ గుడి గురించి గతంలో జైలుకు కూడా వెళ్లాను. అమ్మవారి పట్ల తప్పు చేస్తే శిక్షిస్తుంది.

## కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



**ప్రజాపక్షం/శాలిగౌరారం:** మండల పరిధిలోని వల్లాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతీ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజైనా శుక్రవారం నాడు మహిళల సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల నుండి దాదాపు 500 మంది మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేముల పుష్ప వీరేశం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాదగోని కవితా రామలింగయ్య, పూజారులు వావిరాల రామలింగయ్య శర్మ, వేణునాథ శర్మ , శివ స్వాములు , గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి




**ప్రజాపక్షం/నాంపల్లి;** విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని నాంపల్లి ఎస్ఐ లచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అఖిల భారత విద్యార్థి సమాఖ్య స్థానిక ఎస్ఐ లచ్చిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ధైర్యంగా ఉండి పరీక్షలు రాసి ఉత్తమ ఫలితలు సాధించి గొప్ప లక్ష్యాలను ఏర్పర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, మండల నాయకులు సందీప్, ఉపాధ్యాయులు దామోదర్‌చారి, నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఎన్‌సిసితో భవిష్యత్తు బంగారం




**ప్రజాపక్షం/ఆలేరు :** విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవర్చుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి ఎన్‌సిసి అధికారి దూడల వెంకటేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 202425 సంవత్సరానికి గాను పదో ఎన్‌సిసి వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ సింగుకు సంబంధించిన సెలక్షన్ నిర్వహించి సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు దినేష్ వర్ధన్, నికేష్ కోట్లే, కోటగిరి శేఖర్, సోమరాజు, యోగేశ్వర రావు, హరినాథ్ రెడ్డి, అలీ, నవీన్, మురళి, విజయలక్ష్మి, స్వర్ణలత, కవిత, అఖిల తదితరులు పాల్గొన్నారు..

## సాయిసిద్ధార్థలో విద్యార్థులకు విడ్కోలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని సాయిసిద్ధార్థ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఘనంగా విడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. పాఠశాల యజమాన్యం సభ్యులు చిట్టేడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రావు, ఉపాధ్యాయులు రాజు, దుర్గాశంకర్, రమేష్, రాజీవ్, ప్రసాద్, సఫియ, రాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/శాలిగౌరారం:** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు చొరవతో మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10 లక్షల రూపాయలు కేటాయించారు. దీనిలో భాగంగా అడ్లూరు గ్రామంలో ఐదు లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతన సిసి రోడ్డు కనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ , మాజీ వైస్ ఎంపీపీ, గ్రామ శాఖ అధ్యక్షుడు భూపతి అంజయ్య, కంటెస్టెడ్ ఎంపిటిసి గరిగంటి శంకర్, మండల నాయకులు నల్లగొండ శ్రీను, బోడ విజయ్, బోడ దానయ్య, బోడ అశ్విన్ కుమార్ ,గోనె యాదగిరి రెడ్డి, దొనకొండ రవి, తుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సదస్సు విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** ఈ నెల 17న నల్లగొండ జిల్లా కేంద్రంలలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహిస్తున్న మాదిగ ఉపకులాల సదస్సును పార్టీలకతీతంగా విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో శుక్రవారం సదస్సుకు సంభందించన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి సమాజంలో మాదిగలు చాలా వెనుకబడిపోయారని, మాదిగలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ఎస్‌సి రిజర్వేషన్ ప్రక్రియ ఒక్కటే మార్గమని అన్నారు. సదస్సును విజయవంతం చేసి మాదిగల సత్తా చాటాలని పాపయ్య కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మంద వెంకన్న, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి సత్యనారాయణ, నాయకులు జిట్ట స్వామి, చింత సురేష్, పులిగిల్ల దిలీప్, మీసాల అశోక్, భరాల వెంకన్న, నాగిళ్ళ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల దృష్ట్యా సరిహద్దులో తనఖీ కేంద్రాల ఏర్పాటు



**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ లో లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటిమద్యం, డబ్బు సరఫరా కాకుండా నాగార్జునసాగర్ వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని నందికొండ సిఐ బీసన్న ఎస్ ఐ సంపత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర సరిహద్దు వ రాత్రి, పగలు ఇతర జిల్లాల నుండి, పక్క రాష్ట్రాల నుండి వచ్చి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఇందుకోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. డబ్బు మద్యం రవాణా జరగకుండా నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. తనిఖీ కేంద్రాల వద్ద సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తారని వచ్చి పోయే వాహనాలను, అనుమానితులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారన్నారు. అనుమానాస్పదంగా కనిపిస్తే వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# హరితహారం లక్ష్యాలను సాధించాలి



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్:** హరితహారం ద్వారా రాబోవు మూడు సంవత్సరాలలో మొక్కలు నాటే ప్రణాళిక వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ అధికారులకు సూచించారు. కలెక్టరేటు కాన్ఫరెన్సు హాలులో శుక్రవారం ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వచ్చే మూడు సంవత్సరాలకు గాను హరితహారంలో నాటే మొక్కలను నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని రాబోయే జూన్, జూలై మాసాలలో వర్షాలకనుగుణంగా మొక్కలు నాటాలని, శాఖల వారి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఖాళీ భూములు, చెరువు కట్టలు, రోడ్ల వెంట, తదితర ప్రాంతాలలో మొక్కలు నాటాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా నర్సరీలలో అవసరమైన మొక్కల పెంపకం చేపట్టాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరు, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

## అనుములకు కీర్త పురస్కారం



**ప్రజాపక్షం/చిట్యాల:** గ్రంథాలయాల అభివృద్ధి కోసం చేస్తున్న సేవలను గుర్తుగా హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పురస్కారానికి నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన అనుముల శ్రీనివాస్ ఎంపికయ్యారు. 2022 సంవత్సరానికి గాను ఎంపిక చేసిన కీర్తి పురస్కారాన్ని ఈ నెల 21న నాంపల్లిలోని యూనివర్సిటిలో అతనికి ప్రధానం చేయనున్నారు. శ్రీనివాస్ తన స్వగ్రామంలో పలువురు మిత్రులతో కలిసి 2006లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి నిరాటంకంగా నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా తెలుగు రాష్ట్రాలలోని కడప, చిత్తూరు, సూర్యాపేట, నల్లగొండ, కరీంనగర్ తదితరు జిల్లాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేశారు. అతను సేకరించిన అనేక పుస్తకాలను వివిధ గ్రంథాయాలకు అందజేయడం జరిగింది. ఆయనకు పురస్కారం రావడం పట్ల అతని మిత్ర బృందం అభినందనలు తెలియజేసింది.

## మూగజీవాలకు టీకాలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో శుక్రవారం మూగ జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగింది. మండల వ్యాప్తంగా సుమారుగా 60 జీవాలకు వ్యాధి టీకాలు ఇచ్చినట్లు పశువైద్యాధికారి డా. ప్రత్యూష తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్క తమ వద్ద ఉన్న మూగ జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను కచ్చితంగా ఇప్పించాలని ఎటువంటి అపోహాలు లోనుకాకుండా పశువులకు టీకాలను ఇప్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కుంచాల సుశీల, డా. యాకుబ్, ప్రవీణ్, గోపాల మిత్రలు గోవింద్,కృష్ణ, నరేష్ రైతులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** సజ్జలు, జొన్నలు, రాగులు, తైదలు వంటి చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గుండాల వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామునిగుండ్ల తండా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషన పక్షం కార్యక్రమంలో గర్భిణిలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనంను గర్భిణిలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆకు కూరలు, చేపలు, కూరగాయలు, పాలు, పండ్లను ఆహారపు అలవాట్లలో భాగంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుజాత, విజయ, సుశీల, కవిత, ఆయా, గర్భిణిలు, బాలింతలు, చిన్నారు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేయాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ భారతమ్మ, ఎనగల రాజప్ప, ఎడ్జెర్ల సాయిలు, కుకుట్ల మల్లేశం, మైలారం నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయంలో గోమాతకు ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్‌:** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం గోమాతకు గోపూజా కార్యక్రమంలో భాగంగా ఆలయ అర్చకులు హరీష్‌కుమారచార్యులు, మనోహరచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదే విధంగా ఆలయంలో శ్రీ గోదా వేణుగోపాల భజన మండలి వారిచే వైభవంగా భజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎమ్‌.పి లక్ష్మణ్‌రావు, కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా, సాయికృష్ణ, యరగాని గోపాలం, మాడ్గుల లింగయ్య, యరగాని గురవయ్య,యలమంచమ్మ లక్ష్మి, రమణ, భాగ్యలక్ష్మి, నాగమణి, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్‌,రమేష్‌, ఉపేందర్‌, భక్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండలంలోని పులగంబండ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్ ఆర్. సైదమ్మ మాట్లాడుతూ చిరుధాన్యాలతోనే సంపూర్ణఆరోగ్యం



లభిస్తుందన్నారు. గర్భిణీలకు, బాలింతలకు చిరుధాన్యాల ప్రాముఖ్యతపై, ఆహార పదార్థాలు, వైద్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమంనిర్వహించారు.కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పొలిశెట్టి శ్రీధర్, ఆయమ్మ కమల, ఆశాకార్యకర్త జ్యోతి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## చేతబావికి 30 విద్యుత్ మోటార్లు ఏర్పాటు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్‌:** మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న పురాతన ఒక చేదబావికి 30 విద్యుత్ మోటార్లను ప్రజలు ఏర్పాటు చేసుకుని నీటిని వాడుకుంటున్నారు. గతంలో గ్రామంలో అనేక సార్లు నీటి సమస్య ఏర్పడిన ఈ చేదబావి ఎండిపోలేదు.ప్రస్తుత వేసవిలో కూడా ఈ బావిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.

## విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించాలని జన చైతన్య ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పినపరాళ్ల వంశీ, సభ్యులు పిల్లి శివశంకర్, పార సాయిలు అన్నారు.ఈ సందర్భంగా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మట్టపల్లి రవీందర్, తేలుకుంట్ల శ్రీను పదవతరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు కాశీవిశ్వనాథ్, చీకూరి రాజేష్, దగ్గుబాట రమేష్, గంజి శివ, రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీనే లక్ష్యం

### మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ మున్సిపాలిటిని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి అన్నారు.శుక్రవారం మున్సిపాలిటిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మంత్రి ఉత్తమ్ మున్సిపాలిటి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ప్రధాన రహదారి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.పట్టణంలో అన్ని వార్డులలో మౌలిక వసతులను పెంపొందించేందుకు నిధులను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సౌకర్యాలు, అభివృద్ధి పను లను సమాంతరంగా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు, దొంగరి మంగమ్మవీరారెడ్డి, ములకలపల్లి రాంగోపి, వేముల వరలక్ష్మి నాగరాజు, చిలకబత్తిని సౌజన్యధనుంజయ్, జైలు ధనమ్మ, ఫణిరాంరెడ్డి, సరితవీరారెడ్డి,రాజానాయక్, త్రివేణి వెంకటేష్, అట్లూరి మంజులహరిబాబు, కెఎల్‌ఎన్‌రావు, ఉపేంద్రసైదులు, దొంతగాని పద్మశ్రీనివాస్, గాయత్రిభాస్కర్, అమరబోయిన సతీష్, గుంజ భవాని, యరగాని గురవయ్య, గంగరాజు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో మండలాభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్‌:** రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపిపి గూడెపు శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం మండలంలోని బూరుగడ్డ గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.విద్యుత్ లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామాల్లో విద్యుత్ వెలుగులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ రాంప్రసాద్‌గౌడ్, బూరుగడ్డ మాచరం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు యరగాని భిక్షం, గడ్డం నాగయ్య,గ్రామ కాంగ్రెస్ నాయకులు యరగాని నరసింహారావు ,బత్తిని వీరబాబు,యరగాని సైదులు, కట్టబోయిన గోవిందు,రాగం నాగయ్య, చిమట సైదులు, మేకపోతుల నరసింహారావు,పెండెం మట్టపల్లి,పార్ధనబోయిన మల్లయ్య, పార్ధనబోయిన గంగయ్య, కందుకూరి నరసింహారావు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులను ప్రోత్సహిస్తాం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సమాజంలో ఉన్న చురుకైన పిల్లలను గుర్తించి టాలెంట్ టెస్టుల ద్వారా వారిని ప్రోత్సాహిస్తామని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రెడ్‌హౌజ్‌లో 35వ వార్డుకు చెందిన ముల్కలపల్లి నందిని న్యూమిలినీయం స్కూల్‌లో 8వ తరగతి చదువుతూ చుక్కా రామయ్య టాలెంట్ టెస్టులో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించడంతో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పేదరికంలో ఉండి ఎంతో మంది విద్యార్థుల చదువులకు



దూరమవుతున్నారని, నందిని పేదరికంలో ఉండి కూడా చదువులో సరస్వతిగా రాణించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాం రెడ్డి సర్వోత్తమరెడ్డి, మాజీ కౌన్సిలర్ జ్యోతికరుణాకర్, ఏనిమిలేటి అభినయ్, నాయకులు గండూరి రమేష్, వెన్న మధుకర్‌రెడ్డి, చెంచెల శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నా రు.

## లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయండి

### ఆలయ కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణకుమార్

**ప్రజాపక్షం/చివ్వెంల:** ఈ 27 నుండి మూడు రోజుల పాటు జరగనున్న శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్య లో భక్తుల పాల్గొని విజయవంతం చేయాలని ఉంద్రు గొండ లక్ష్మీ నరసిం



హ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉంద్రుగొండ గుట్టలో వెలసిన లక్ష్మీ నరసింహాస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉంద్రుగొండ లక్ష్మీ నరసింహాస్వామి 16వ బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బంధకవి కృష్ణమోహన్, శంకరాచారి, నరసయ్య, గుండా శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది



**ప్రజాపక్షం/సూర్యాపేట:** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నూతన్ కల్ విద్యార్థుల సౌకర్యార్థం, అభివృద్ధిలో దాతలు ముందుకు వచ్చి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పాఠశాల ఎస్‌వో మాధవి అన్నారు. శుక్రవారం పాఠశాలలో పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ పాఠశాలను 2008లో ఏర్పాటైందని, విద్యార్థినులు 200 మంది విద్యను అభ్యసిస్తున్నారని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా పాఠశాలలో షోషల్ టీచర్‌గా పనిచేస్తున్న మారేపల్లి (సంగు) హారిక తన ఆలోచన తో వారి బంధువులు, స్నేహితుల సహకారంతో 1లక్ష రూపాయల వ్యయంతో విద్యార్థులకు కావాల్సిన అవసరాలను, రూమ్‌లలో విద్యుత్, మరుగుదొడ్లకు తలుపులు, సౌండ్ సిస్టమ్, డిజిటల్ విద్యను అందించేందుకు కలర్ టివి, కుర్చీలు, ఫ్యాన్లు, ఎమర్జెన్సీ లైట్లు అందించడంతో పాటు పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, ఇతర మెటీరియల్‌ను, ఆల్పహారం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మారేపల్లి సత్యనారాయణ, జాన్సీసంగు బాబు, సంగు శైలందర్, నరేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని దోపిడీచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కోదాడ:** తరుగు పేరిట రైతాంగాన్ని దోపిడి చేస్తున్న మిల్లర్లు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలుగురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు శుక్రవారం ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటా ధాన్యానికి రెండు కేజీలు, గ్రామాల్లో 70 కేజీల బస్తాకు రెండు



న్నర కేజీల తరుగు తీస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి దొపిడి చేస్తున్న మిల్లర్లు,వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటాలకు పాలాభిషేకం

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సన్నీరు మురళి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేక నిర్వహించార.ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం నాయులు పార సీతయ్య, చింతలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రం లోనే అత్యధిక జనాభా కలిగిన మున్నూ రు కాపులకు ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు



చేయడం హర్షణీయం అన్నారు.మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించిన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి మున్నూరుకాపు సంఘం మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో కంబాల నరేష్,వెంకట్రావు, చింతలపాటి శేఖర్, సైదులునాయుడు, ఆవుల శ్రీనివాస్,ఆవుల గోపి, కొండలు, నవీన్,మునగాల వైస్ ఎంపిపి బుచ్చిపాపయ్య, వేనేపల్లి వీరయ్య, మునగాల సర్పంచ్ కాసర్ల కోటయ్య,ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్, భీమిశెట్టి వెంకటేశ్వర్లు, హనుమంతరావు, కస్తూరి సురేష్, నరేష్, పవన్ పాల్గొన్నారు.

## దేశ రాజకీయ దిక్సూచి కాన్షిరాం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** దేశ రాజకీయాల్లో కొత్త చరిత్ర లిఖించిన దేశ రాజకీయ దిక్సూచి కాన్షిరాం అని బియస్పీ నియోజకవర్గ ఇంచార్జి రాపోలు నవీన్‌కుమార్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని సహృదయ వృద్ధాశ్రమం నందు బియస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా నవీన్‌కుమార్ కాన్షీరాం చిత్రపటానికి పూల



మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వర్గాలకు అధికారమే లక్ష్యంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర ద్వారా బహుజన వర్గాలను ఏకం చేసి అణగారిన బహుజన వర్గాలకు అధికారాన్ని అందించిన మహోన్నత రాజకీయ శిఖరం కాన్షీరాం అన్నారు. కాన్షీరాం జయంతిని పురస్కరించుకుని ఆశ్రమంలోని 25 మంది వృద్ధులకు బట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బియస్పీ నాయకులు కర్రి సతీష్‌రెడ్డి, యడవెల్లి కృష్ణవేణి, అమరవరపు వెంకటేశ్వర్లు, తక్కెళ్ల నాగార్జున, పెదపంగ ఉపేందర్, ఆశ్రమం నిర్వాహకురాలు సావిత్రమ్మ,వృద్ధులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని కోదాడ ఆర్డీవో ఆర్. సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం కిట్స్ ఇంజనీరంగ్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించి మాట్లాడారు. 18 సంవత్సరాలు దాటిన




యువతీయువకులు విధిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. విద్యావంతులు ప్రజాస్వామ్య విలువులను, రాజ్యాంగ ఫలాలను తెలుసుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీంషరీఫ్, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్ చందా శ్రీనివాసరావు, విప్పర్ల రమేష్, ప్రిన్సిపల్ గాంధీ, డిటీ అనిల్‌కుమార్, అకడమిక్ డైరక్టర్ పోతుగంటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం/ఆలేరు :** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మండలంలోని గొలనుకొండ, సారాజిపేట, కొల్లూరు, టంగుటూరు, మందనపల్లి, కంది గడ్డ తండా, పటేల్ గూడెం, కొలనుపాక గ్రామాలలో సీసీ రోడ్లను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు పారునంది భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు క్రాంతి నాయక్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల దశరథ, మండల యూత్ అధ్యక్షులు ఉట్కూరు సురేష్, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, ఆరె ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు మాటూరు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడిగా నారసింహుడు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇవాళ స్వామివారు శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కృష్ణుడిగా స్వామివారిని అందంగా ముస్తాబు చేసిన అర్చకులు.. ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను ఆశీర్వదించారు. అనంతరం తూర్పు ద్వారం ఎదుట శ్రీకృష్ణ అలంకార సేవను అధిష్టింపజేసి అవతార విశిష్టతను భక్తులకు వివరించారు. యజ్ఞాచార్యుల వేదపఠనాలు, పారాయణీకుల వేదపారాయణాలు, రుత్వికుల మూల మంత్ర, మూర్తిమంత్ర జపాల మధ్య శ్రీకృష్ణ అలంకార సేవను ఘనంగా నిర్వహించారు. ఇవాళి సేవలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానం

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వక కలిసి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పారునంది భాస్కర్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల దశరథ, మాజీ సర్పంచ్ శంకరయ్య, దానియేలు పాల సెంటర్ డైరెక్టర్ అచ్చిని బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్షిరాం జయంతి

**ప్రజాపక్షం/భువనగిరి :** ధర్మ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో మాన్యవర్ కాన్షీరాం జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మాట్లాడుతూ బిసి,ఎస్సి,ఎస్టి ప్రజలకు రాజ్యాధికారం సాధ్యమే అని నిరూపించిన వ్యక్తి కాన్షిరం అన్నారు. కాన్షిరాం స్ఫూర్తి తో బిసి,ఎస్సి,ఎస్టిలకు రాజ్యాధికారం తీసుకురావాలని తెలంగాణలో ధర్మసమాజ్ పార్టీని డాక్టర్ విశారథన్ మహారాజ్ ఏర్పాటు చేశారన్నారు. కాన్షిరం గారి జయంతి సంధర్భంగా 2023లో పార్టీ స్థాపించారన్నారు. ప్రజలందరికీ కాన్షిరాం జయంతి, పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో బిసి,ఎస్సి,ఎస్టిలకు రాజ్యాన్ని సాధించి పెట్టేది ధర్మసమాజ్ పార్టీ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాలయ్య, అశోక్ యాదవ్, శాంతికుమార్, మహేష్, సంజీవ, వి.శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమ కార్పొరేషన్ పట్ల హర్షం



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** గొల్ల కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని యాదగిరిగుట్ట మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సుబ్బురు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినటువంటి కార్యక్రమంలో యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వైకుంఠ ద్వారం వద్ద ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశలు నెరవేరే సమయం ఆసన్నమైందని, సంచార జాతులైనటువంటి గొల్ల, కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల గొల్ల, కురుమల పిల్లలకు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగవడమే కాకుండా రాజకీయంగా, సామాజికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుందని కార్పొరేషన్ ద్వారా అందజేసేటువంటి పథకాలను అందిపుచ్చుకోవాలని అదేవిధంగా గొర్రెలు మేకలు పెంపకదారులకు 50 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పింఛను అందజేయాలని, దశాబ్దాల కాలంగా అమలకు నోచుకోనటువంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని శఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఈ ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి వాగ్దానం ప్రకారం అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నటువంటి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభినందనీయులని కొనియాడారు, ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల నర్సింహులు, జిల్లా కురుమ సంఘం కార్యదర్శి కాటూరి అచ్చయ్య, తుర్కపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండా భాస్కర్, సిపిఐ మండల పార్టీ కార్యదర్శి కలపల్లి మహేందర్, సైదాపురం పెద్ద కురుమ నంద వెంకటేష్, మండల కురుమ సంఘం కార్యదర్శి జెట్ట సాగర్, జోగు శంకర్, మైలార్ గూడెం పెద్ద కురుమ మండల ఉపాధ్యక్షులు ఎడపల్లి పర్వతాలు, కలపెల్లి పర్వతాలు, జిల్లా ఉపాధ్యక్షులు కూనూరు బాలకిషన్, ఒగ్గు మహేందర్, అర్చన, సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల విరాళం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పాఠశాల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తున్న దాతల కృషి మరువరానిదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లాయిపల్లి ప్రధానోపాధ్యాయులు కే రాధిక అన్నారు. పాఠశాల పూర్వ విద్యా కమిటీ చైర్మన్ కుడుముల యాదిరెడ్డి కుమారుడు పూర్వ విద్యార్థి సుధాకర్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం రూ.1లక్ష నగదును శుక్రవారం అందజేశారు. అమెరికాలో స్థిరపడి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా విధులు నిర్వర్తిస్తూ చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా గొప్ప మనసుతో ముందుకు రావడం గర్వించదగిన విషయమని దాతను కొనియాడారు. అదేవిధంగా సప్తపరిణి గోశాల సత్యనారాయణ, ఉత్తరలు 9 కుర్చీలను బహుకరించారు. పేద పిల్లలకు ఏకైక దిక్కుగా నిలిచి ప్రభుత్వ పాఠశాలలను దాతలు ఆదుకోవడం, అభివృద్ధికి సహకరించడం అన్ని దానాల్లో కెల్లా విద్యా దానం గొప్పదనీ గూడూరు అంజి రెడ్డి దాతలను ప్రశంసించారు. అనంతరం దాతలను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్ రెడ్డి, విమలాదేవి, జ్యోతి ,ఎల్లయ్య అనురాధ్ కుమార్, సహజీవన్ రెడ్డి, శ్రీదేవి,అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీప్ అవగాహనతో వంద శాతం ఓట్లు నమోదు




**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** స్వీప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటుహక్కు ఉన్న యువత అందరూ వంద శాతం ఓటు నమోదు చేసేలా చూడాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి ఎం.ఎ.కృష్ణన్ క్యాంపస్ అంబాసిడర్లకు సూచించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలకు క్యాంపస్ అబాసిడర్స్ గా నియమితులైన ప్రిన్సిపల్స్, డిపిఎం, ఎపిఎం లకు విద్యార్థినీ విద్యార్థులను ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసేలా శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు..శిక్షణా కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ క్రిష్ణన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలమైన ఎన్నికల ప్రక్రియలో ప్రజలు ముఖ్యంగా యువత భాగస్వామ్యం కావాలని, అందుకోసం కళాశాలల్లో విద్యార్థులకు ఓటు యొక్క విలువ తెలియచెప్పేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్క విద్యార్థిని ఓటరుగా నమోదు చేయాలని, అంతే కాకుండా ఎన్నికల రోజున వారంతా పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా క్యాంపస్ అంబాసిడర్లు అవగాహన కల్పించాలని కోరారు. డబ్బు, మద్యం, బహుమతులు ఎన్నికల వేళ ప్రలోభ పెడుతుంటాయని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా అభ్యర్థులను ఎన్నుకున్నట్లయితే తిరిగి వారి నుండి మనం మంచిని ఆశించవచ్చుననే విషయాన్ని యువ ఓటర్లకు తెలియచెప్పాలని సూచించారు. ఎన్నికలలో జరిగే అక్రమాలపై 'సి' విజిల్ యాప్ లో ఫిర్యాదులు చేయడం ద్వారా వంద నిమిషాలలో ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుదని, ఎం.సి.సి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలు పకడ్బందీగా అమలు అవుతాయని ప్రజలకు, యువతకు తెలియాల్సి ఉందని అన్నారు. రేపటి తరానికి తగినట్లుగా భావితరాలను తయారు చేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందని వంద శాతం ఓటు నమోదు, ఓటు వినియోగం జరిగేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు.శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిపిఎం, ఎపియంలు, అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ పరీక్షప్యాడ్‌ల పంపిణీ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్‌లు పంపిణి చేశారు. విద్యార్థులు పది పరీక్షలో ఉత్తమ ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలు సాధించాలన్నారు. జరిగే పరీక్షలో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో హాజరు కావడానికి ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు పనకంటి భాస్కర్‌రావు, యాపాల కృష్ణారెడ్డి, బొడ్డు శంకరయ్య, గోవర్ధనచారి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని నియమించండి



**ప్రజాపక్షం/మోట-కొండూర్:** మోటకొండూరు మండల కేంద్రానికి గ్రామపంచాయతీ కార్యదర్శిని నియమించాలని, పూర్తి స్థాయి పంచాయతీ కార్యదర్శి లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని మోటకొండూరు మండల బిజేపి నాయకులు ఎంపీడీఓ ఇందిరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చీర రవీందర్, తండ కృష్ణ, ఆలేటి నాగరాజు, రేగు ఉపేందర్, గడ్డం రమేష్, భూమండ్ల మురళీ, భూమండ్ల సతీష్, శనిగారం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/భువనగిరి:** తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం పెద్దల సహకారంతో మన తెలంగాణ బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోత్బలంతో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో గత మంత్రివర్గ సమావేశంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి వీరశైవదిలింగ సమాజం సభ్యులు పిల్లల జంగప్ప, కూర శివ కుమార్, ఉమెంతలా బసవేశ్వర్, బండి సురేష్, రాము, అడవప్ప, భద్రప్ప, రాజశేఖర్ శివశంకర్, భాస్కర్ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

## టాయిలెట్స్ అందుబాటులోకి తేవాలి




**ప్రజాపక్షం/మోత్కూర్:** మోత్కూర్ మున్సిపాలిటీలో నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. నిర్మించి, నిర్వహణ గాలికి వదిలేశారు. వాటికి నిటివసతి లేకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మోత్కూర్ మున్సిపాలిటీ టాయిలెట్ సమస్య చాలా తీవ్రంగా ఉంది. అంబేద్కర్ చౌరస్తా, బ్యాంక్ సమీపంలో, పోలీస్ స్టేషన్ దగ్గర టాయిలెట్స్ లేకపోవడంతో ఇప్పటికే ప్రయాణికులు ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తవి నిర్మించకపోగా పాత వాటిని నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారు. డాబంగ్లా, చెరువు కట్ట, పోతాయ గడ్డ అగ్రికల్చర్ మార్కెట్ సమీపంలో ప్రజా అవసరాలకు ఉపయోగపడతాయని టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. ఇకనైనా ఈ టాయిలెట్స్ కి నీటి సరఫరా పున:రుద్ధరించి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని, మున్సిపాలిటీ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా జి. మారయ్య, ఉపాధ్యాయులుగా పారిజాత, దుర్గభవాని, శౌరి, క్రాంతి, ఆశబేగం, ఆదినారాయణ అలరించారు. ఈ కార్యక్రమానికి గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, సిఆర్‌పి లింగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రాములు, శ్రీధర్, రాజులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని చెన్నమనేనిపల్లి గ్రామ శివారులో శుక్రవారం తెల్లవారుజామున మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ రామ్మూర్తి సిబ్బందితో కలిసి పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు.

## కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



**ప్రజాపక్షం/చిట్యాలః** తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక యాదవ, కురుమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల యాదవ, కురుమ సంఘ నాయకులు కొసనం అశోక్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ ఏర్పాటైతే యాదవ, కురుమ సామాజిక వర్గానికి లబ్ధి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి వర్గానికి అశోక్ కృతజతలు తెలిపారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/శాలిగౌరారంః** మండల పరిధిలోని రామగిరి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతన సిసి రోడ్డు పనులను జిల్లా కాంగ్రెస్ నాయకుడు నిమ్మల కృష్ణమూర్తి గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మొగుళ్ల శ్రీనివాస్ , చెరక కొమరయ్య, బొడ్డు అవిలయ్య, నిమ్మల మల్లయ్య, ఆకుల శ్రీనివాస్, బట్టు మల్లేష్ ,గ్రామ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు మోసపోవద్దు



**ప్రజాపక్షం/ నల్లగొండ :** సాంకేతిక విజ్ఞానం పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వినియోగదారులు మోసపోకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ప్రపంచ వినియోగదారుల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సంవత్సరం కృత్రిమ మేధస్సు జాగ్రత్తలు సమస్యలు అనే అంశంపై ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నదని మనిషిలాగే రోబోలు ఇతర ప్రత్యామ్నాయ పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నదని, భవిష్యత్తులో ఇది మానవాళికి ఉపయోగకరంగాను మరో రకంగా ఇబ్బందికరంగా మార,నున్నదని దీనిని దృష్టిలో ఉంచుకుని వినియోగదారులు వస్తు, సేవల వినియోగంలో మోసపోకుండా ముందుగానే అవగాహన కల్పించాల్సిన బాధ్యత వినియోగదారుల సంఘాలు, ప్రభుత్వ సంస్థలు తదితరులపై ఉందనిఅన్నారు. ఇందుకుగాను వినియోగదారుల సంఘాలు తరచూ అవగాహన సమావేశాలను నిర్వహిస్తూ వినియోగదాలను చైతన్యం చేయాలని కోరారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఫుడ్ కమిటీ సభ్యులు సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, జిల్లా వినియోగదారుల సంఘం సభ్యులు గురువయ్య, కన్జ్యూమర్ ఆర్గనైజేషన్ కోపరేటివ్ ప్రెసిడెంట్ హిమగిరి పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ఆర్డీవోగా శ్రీనివాస్‌రావు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఆర్డీవోగా గూడూరు శ్రీనివాస్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై జగిత్యాల వెళ్లనున్న ఆర్డీవో బి.చెన్నయ్య నుంచి శుక్రవారం బధ్యతలు చేపట్టారు. జగిత్యాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసిన శ్రీనివాస్‌రావు బదిలీపై ఆర్డీవోగా మిర్యాలగూడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఆర్డీవో చెన్నయ్య జగిత్యాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) బదిలీపై వెళ్లారు. కరీంనగర్‌కు జిల్లాకు చెందిన శ్రీనివాస్‌రావు 2004లో గ్రూప్2 పోటీ పరీక్ష ద్వారా డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. 2007లో పదోన్నతి పొంది తహసీల్దార్‌గా 17 సంవత్సరాలపాటు కరీంనగర్‌లో పనిచేశారు. 8 నెలల క్రితం పదోన్నతి పొంది జగిత్యాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం మిర్యాలగూడ ఆర్డీవోగా బదిలీపై వచ్చారు. ఆయనకు తహసీల్దార్ హరిబాబు, డీటీ షరీఫ్, డీఏవో రాజ్యలక్ష్మి , ఆర్ఐ శ్యామ, జేఏ జమాల్‌లు స్వాగతం పలికారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి నియామకం



**ప్రజాపక్షం/మర్రిగూడః** కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గా రామదాస్ శ్రీనివాస్ ను నియమిస్తూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియామక పత్రం అందజేశారు.ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తించి నాకు మరలా రెండోసారి అధ్యక్ష పదవి కట్టబెట్టడం జరిగింది అన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పోతానని తెలిపారు.కార్యక్రమములో మాజీ జడ్పిటిసి మేతర్ యాదయ్య,రాంరెడ్డిపల్లి ఎంపీటీసీ రవీందర్ రావు,లెంకలపల్లి ఎంపిటీసీ శ్రీశైలం,నాంపురం మాజీ సర్పంచ్ కంచుకుంట్ల సంపత్,మాజీ ఎంపిటిసి వెంకట పేట బాలయ్య,కళ్లెం జైపాల్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన




**ప్రజాపక్షం/మర్రిగూడః** యారగాళ్లపల్లి గ్రామంలో ని అంగన్వాడీ కేందద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపిఓ లావణ్యకుమారి పాల్గొని చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాబ్యాసం చేయించారు.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ యశోద , పంచాయతీ కార్యదర్శి పద్మ , అంగన్వాడి టీచర్లు రజిత, మమత, సత్తమ్మ, ఆయలు, ఆశలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలి



**ప్రజాపక్షం/నడిగూడెంః** విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి పదవతరగతిలో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాలని ఎస్ఐ జి.అజయ్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండలంలోని బృందావనపురం వాసి అయిన జియాలజిస్ట్‌గా పనిచేస్తున్న కంభంపాటి గోవిందరావు సౌజన్యంతో మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్లు,జామెట్రీ బాక్సులు,పెన్నులను ఆయన పంపిణీ చేశారు.కార్యక్రమంలో కంభంపాటి సత్యనారాయణ, నాగేశ్వరరావు, బాణాల నాగరాజు,వేపూరి సుధీర్,ఉపేందర్,హెచ్ఎం మైనం శోభన్‌బాబు, ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, మీరాజుద్దీన్,సుబ్రహ్మణ్యం,మౌలానా, కత్తి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, అహల్యదేవి, శకుంతల, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** ఆస్తి పన్ను వసూలును వేగవంతం చేయాలని మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో ఆస్తి పన్ను, నల్లా పన్ను వసూలు విషయంలో పెద్ద బకాయిదారులకు రెడ్ నోటీసు ఇచ్చిన బకాయిదారుల నుంచి బకాయిలు రాకుంటే జప్తు కార్యక్రమం చేపట్టాల్సి ఉందన్నారు. రూ.5లక్షలు బకాయిలు ఉన్న వారి ఆస్తి జప్తుకు సమాయత్తం కావాలన్నారు. రెడ్ నోటీసు ఇవ్వాలని, ఇవ్వకుంటే వెంటనే ఇవ్వాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం, గత బకాయిలు కలిపి సుమారు. 25కోట్లు ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు 33శాతం మాత్రమే వసూలు జరిగిందన్నారు. ఒక థియేటర్, ఒక కళాశాల యాజమాన్యంకు మరోసారి గుర్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో రెవెన్యూ ఆఫీసర్ డి.కల్యాణి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాకేష్, సిబ్బంది ఉన్నారు.

## నల్లగొండ ఎంపి అభ్యర్థిగా వస్కుల మట్టయ్య




**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** హైద్రాబాద్ ఓంకార్ భవన్ బీఎన్ హాల్‌లో బిఎల్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ జనరల్ బాడి సమావేశంలో నల్లగొండ ఎంపీ స్థానానికి బీఎల్‌ఎఫ్ బలపరిచిని ఎంసీపీఐయు అభ్యర్థిగా వస్కుల మట్టయ్యను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన ఎంసీపీఐయూ జాతీయ కార్యదర్శి అశోక్, బీఎల్‌ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్‌కు, ఎంసీపీయూ రాష్ర కార్యదర్శి గాదగోని రవి, కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, నాయకులు ఎస్‌కె.నజీర్, సైదమ్మ, కాశీ, గోపి, సోమన్నకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చిరు ధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తాయి



**ప్రజాపక్షం/నాంపల్లి;** మండల పరిధిలోని దామెర గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వసంత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యానికి నిత్య జీవితంలో వాడుకోవాలన్నారు. చిరు ధాన్యాలలో ఐరన్, ఫైబర్, పోషకాలు ఎక్కువ కలిగి ఉంటాయని వాటిపై అవగాహన కల్పించారు. పుల్లలు పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు, ఆరు నెలలు దాటిన తర్వాత అనుబంధ ఆహారం, రెండు సంవత్సరాల పిల్లల వరకు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. అనంతరం అన్నప్రాసన నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు యాదమ్మ, భాగ్యమ్మ, ఆయాలు, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్కల స్వైర విహారం

**ప్రజాపక్షం/నందికొండః** మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక పైలాన్ కాలనీ ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేసి మనుషులను గాయపరుస్తున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. రోడ్లపై నడిచే పాదాచారులను, వాహన చోదకులను కుక్కలు గాయపరిచాయి. స్థానికులై న సాయి, బహదూర్,లాలు అనే వ్యక్తులను కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి కుక్కల దాడికి గురైన వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉండటంతో స్థానిక కమల నెహ్రూ ఆసుపత్రి కుక్కల భాదితులతో నిండిపోతుంది.మున్సిపల్ అధికారులు స్పందించి పైలాన్ ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో ఉన్న పిచ్చి కుక్కలను నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు.

# పిల్లల చదువుపై తల్లిదండ్రుల ధోరణిలో మార్పురావాలి

పిల్లల్లో శారీరక, ఆరోగ్య వాతావరణం కల్పించాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్.లత

హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాలకు లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం / సూర్యాపేట కలెక్టరేట్:** పిల్లలు ఉన్నత స్థాయి చదువులో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాల ముఖ్యమని, విద్యా పట్ల వారు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత సూచించారు. శుక్రవారం హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ (రామంతపూర్, బేగంపేట )లలో 202425 విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో ప్రవేశం కోసం ఎస్సీ విద్యార్థులకు రెండు సీట్లు కేటాయించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బిఎస్ లత లక్కి డ్రా నిర్వహించారు. మొత్తం 34 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరిలో ఇద్దరు విద్యార్థులను లాటరీ పద్దతి ఎంపిక చేశారు. లాటరీలో అరెంపుల లాస్యశ్రీ, ఇరుగు జసీక లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రుల దోరణి మారాలని అన్నారు. పిల్లలను శారీరకంగా, ఆరోగ్యవంతంగా పెంచాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో సెల్‌ఫోన్ ప్రభావంతో పిల్లలు ఆటలకు దూరం అవుతున్నారని, ఆటలు లేక పోవడంతో శారీరక శ్రమ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నేటితరం పిల్లల్లో బలం లేకపోవడం దురదృష్టకరమని, అంగన్‌వాడీలలో లభించే బల వర్ధక ఆహారంతో పాటు చిరు ధాన్యాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అధికారి కె.లత, సోషల్ వెల్ఫేర్ జిల్లా కోఆర్డినేటర్ పుండరిక చారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో లక్ష్యంతో కష్టపడితే సాధించలేనిది ఏమీలేదు



**ప్రజాపక్షం/ బొమ్మలరామారం :** లక్ష్యాన్ని సాధించాలని ఆశయంతో ఉన్నతమైందని విద్యార్థి దశలో లక్ష్యంతో కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని రిటైర్డ్ సెంటిస్ట్ డిఆర్డిఓ పి.నరసింహారావు, రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ కల్నర్ రంజిత్ చాకో అన్నారు. గురువారం మండలంలోని యావపూర్ గ్రామంలో యువ డిఫెన్స్ అండ్ జూనియర్ కళాశాల 15వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ సెంటిస్ట్ డిఆర్డిఓ పి.నరసింహారావు, రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ కల్నర్ రంజిత్ చాకో విచ్చేసి వేడుకల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాన్ని సాధించాలని ఆశయంతో ఉన్నతమైందని విద్యార్థి దశలో లక్ష్యంతో కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని, దేశానికి సేవలందించే భవి, భారత సైనికులను యువ కళాశాల తయారు చేస్తున్నందుకు యజమాని అని కొనియాడారు. విద్యార్థి విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు పిరమిడ్ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. జూనియర్ ఇంటర్మీడియట్ తోను, డిఫెన్స్ ఆర్మీ కోర్సులతోనూ అదనంగా అభ్యసించడం గొప్ప అవకాశం అన్నారు. విద్యార్థి దశలోనూ క్రమశిక్షణతో పాటుగా కాల మానపట్టికను రూపొందించుకునే సమయపాలన లో ముందుకు సాగినప్పుడే గొప్పగా ఎదిగే అవకాశం ఉందన్నారు.యువ కళాశాల డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వరరావు, నందికంటి భాస్కర్, ప్రిన్సిపల్ శ్రీ శాంతి, భవాని, అకాడమీ డిన్ అబ్దుల్ క్ మన్, అధ్యాపకుబృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతి



**ప్రజాపక్షం / చింతపల్లి :** బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన గొప్ప వ్యక్తి మాన్యశ్రీ కాన్షిరాం 90వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలో బిఎస్‌పి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి మండల అధ్యక్షుడు ముదిగొండ మొగిలయ్య మాట్లాడుతూ కాన్షీరాం బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన పుస్తకానికి ప్రేరేపితుడై రాజ్యాధికారమే లక్ష్యంగా కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర నిర్వహించి ఉత్తర్‌ప్రదేశ్‌లో బహుజనులకు రాజ్యాధికారం అందించారన్నారు. పదవులకు, ప్రలోభాలకు లొంగకుండా తన జీవితం బహుజనులకు అంకితం చేసిన కాన్షీరాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు.

## ఇష్టంలేని పెళ్లితో అదృశ్యమైన యువతి

**ప్రజాపక్షం / తుర్కపల్లి:** మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఇష్టంలేని పెళ్లిపై తీవ్ర మనస్తాపం చెందిన జూపల్లి బబిత(19) అనే యువతి అదృశ్యం అయింది. కాగా అమ్మాయి తండ్రి జూపల్లి బాలయ్య తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు. యువతి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్ గ్రామానికి చెందిన యువతి, నవభారత్ డిగ్రీ కాలేజ్‌లో డిగ్రీ 2వ సంవత్సరం చదువుతున్నదని ఆమెకు ఈనెల 17వ తారీకున పెళ్లి కుదిర్చారు. అయితే ఆమెకు ఇష్టం లేని పెళ్లిని తల్లిదండ్రులు కుదర్చడం వల్ల తీవ్ర మనస్తాపం చెంది గురువారం మద్యాహ్నం తన స్నేహితురాళ్ళకి పెళ్లి పత్రిక ఇచ్చి వస్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదని తెలిపారు. అమ్మాయి తల్లిదండ్రులు వారి బంధువుల ఇళ్ళలో, తన స్నేహితురాళ్ళ వద్ద, చుట్టూ పక్కల ఏరియాలో వెతికినా ఎటువంటి ఆచూకి లబించలేదని, అమ్మాయి తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు తుర్కపల్లి ఎస్సై కేసు నమోదు చేసుకొని అమ్మాయి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సిపిఎం పోటీ

ఎస్ వీరయ్య (సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)




**ప్రజాపక్షం/భువనగిరి:** రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సిపిఎం పోటీ చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని వెన్నెల కళాశాలలో జరిగిన పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సిపిఎం పార్టీ బరిలో ఉంటుందని వారు తెలిపారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రజల మధ్యన ఐక్యత భావాన్ని దెబ్బతీసి సెక్యులర్ భారత దేశంలో మతాల పేరుతో కులాల పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చి వైశ్యామ్యాలను రెచ్చగొట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. భారతదేశంలో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన విధంగా దేశంలో 100 కోట్ల మందికి పైగా పౌష్టికాహారం అందడం లేదు అని ప్రకటించింది, కానీ దేశ ప్రధాని 80 కోట్ల మందికి మాత్రమే అందడం లేదని అబద్ధాలు చెప్పడం విడ్డూరమని వారు ఎద్దేవా చేశారు. అదేవిధంగా నిత్యం శ్రమిస్తున్న కార్మికుల వేతనాలు నిరంతరం తగ్గుతున్నాయని, ఉపాధి హామీ పనులకు నిధులు తగ్గించడం ఉపాధి హామీకి ఆధార్ కార్డును అనుసంధానం చేయడం ద్వారా దేశవ్యాప్తంగా 10 కోట్ల జాబ్ కార్డులు తగ్గిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వ హయాంలో పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయి నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని రానున్న కాలంలో ఆహార ధాన్యాల సంక్షోభం పెరిగిపోతుందని వారు అన్నారు. మోడీ పదేళ్ల పాలనలో మహిళల మీద దాడులు, మానవ సంబంధాలు దెబ్బతిని, ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా ప్రైవేట్ రంగానికి అప్పజెప్పాలని, ప్రభుత్వ రంగంలో ప్రైవేటు వ్యక్తుల వాటాలు పెంచడం ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం తప్ప మరొకటి కాదని వారు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, సిరిపంగి స్వామి, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, ఎండి పాషా, బబ్బురి పోశెట్టి, గంగదేవి సైదులు, బొడ్డుపల్లి వెంకటేష్, బండారు నరసింహ, బోలగాని జయరాములు, అవ్వరు రామేశ్వరి, గడ్డం వెంకటేష్, ఎంఎ ఇక్బాల్, ప్రజా సంఘాల నాయకులు వనం రాజు, ఈర్లపల్లి ముత్యాలు, గంటెపాక శివ, ప్రకాష్, బుర్రు అనిల్, నాయకులు గాడి శ్రీనివాస్, పోతరాజు జహంగీర్, రేఖల శ్రీశైలం, ధూపటి వెంకటేష్, వేముల భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ



**ప్రజాపక్షం / చౌటుప్పల్:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఖూనీ చేస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ ఆరోపించారు. ఎమ్మెల్సీ కవితపై ఈడి దాడులను తప్పుపడుతూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. కవిత అరెస్టు ఆయన ఖండించారు. దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలని లక్ష్యంతో బిజెపి, కాంగ్రెస్ వ్యవహరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై కాంగ్రెస్, బిజెపి పార్టీలు దాడి చేస్తున్నాయని అన్నారు. తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన ఉన్న రోజే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం వెనుక ఉన్న అంతర్యాన్ని తెలంగాణ ప్రజానీకం గుర్తించాలని కోరారు. దేశంలోని బిజెపి యేతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలను గవర్నర్ వ్యవస్థను ఉపయోగించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ కూతురును అరెస్టు చేసి తెలంగాణలో లబ్ధి పొందాలని దురుద్దేశంతో బిజెపి పనిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో వ్యవహరించిందని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం తెలంగాణ ప్రజానీకం బిఆర్ఎస్ వైపు నిలబడాలని కోరారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణారెడ్డి నియామకం



**ప్రజాపక్షం / భూదాన్ పోచంపల్లి:** యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా చింతకుంట్ల కృష్ణారెడ్డిని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు శివసేనారెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి సురేష్ , జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షుడు అవేష్ బిస్తిలు శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. 15 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో సంస్థాగతంగా చేసిన పనిని గుర్తించి తన నియామకానికి కృషిచేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. తన పట్ల నమ్మకం ఉంచి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం ప్రభుత్వ అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహ్మా రెడ్డి, ఆర్జిపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గునిగంటి రమేష్ గౌడ్, మండల అధ్యక్షుడు పాక మల్లేశం పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు భారత లవ కుమార్, కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, బసవ లింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ఎన్ ఎస్ యూఐ జిల్లా సెక్రెటరీ రావుల అనిల్ యాదవ్, మక్తాల నరసింహ్మా, గ్యార సందీప్ చేరాల సుధీర్, జింకల కుమార్ లు అభినందనలు తెలిపారు.

## నేడు మంత్రి ప్రభుత్వ విప్ రాక

**ప్రజాపక్షం / బొమ్మలరామారం :** నేడు మండల కేంద్రంలోని లెఫ్టినెంట్ కల్నల్ వినయ్ బాను రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణకు, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రానున్నట్లు లెఫ్టినెంట్ కల్నల్ వినయ్ బాను రెడ్డి తండ్రి ఉప్పల లయన్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మండల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.